REGISTERED No. 1118.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౨ Vol. 22

చెన్నపట్టణము 1935-వ సం॥ అక్టోబరునెల 18-వ తేది శుక్రవారము

(యువనామసంవత్సరము ఆశ్వయుజమాస బహుళ సప్తమి)

MADRAS FIRDAY 18th OCTOBER 1935

సంచిక ౧౬౬ No. 166

313 362

ఆంధ్రదినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	హైదరాబాదువారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆఱుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆఱుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే

వారపత్రిక

సంవత్సరపు చందా 4 0 0

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ చందాకు చందాబడదు

సంవత్సరాదిసంచికలు

దినపత్రిక చందాదారులకు 1 0 0

వారపత్రిక „ 1 0 0

చందాదారులు కానివారికి 2 0 0

సంచికల సంపుటకు తపాల ఖర్చులు ప్రతి 1-కి 0 6 0

భారతి సచిత్రమాసపత్రిక

సంవత్సరపు చందా 6 0 0

అర్ధసంవత్సరపు చందా 3 0 0

విడిపత్రిక 0 8 0

మోహినీతైలము

5 తం॥ నూనె గల సీసా 1-కి 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిక్రమము చేయువిద్యార్థులకు పిల్లదర్లు ఉద్యోగస్థులు పెందలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల కేశాలావణ్యములకు ప్రాపకులను మనోహరముగ పెంచి కాపాడును. ఈ తైలమునందు గల రమణీయమగు సువాసన చెప్పనలవిగాదు. తలకు రాచి దువ్వుకొనిన, ఇరుగుపొరుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తల లో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారుచేయించి వేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడసియున్నాము. వేయేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో

బొంబాయి—మదరాసు

నానహకారి,

వైద్యుడు,

స్నేహితుడు.

స్వచ్ఛమైన

అమృతాంజనము

40 సం॥ నుండి ప్రఖ్యాతి చెందినది.

నకలు మందులు

చూచి మోసపోకుడు!!

తేలుమందు

వెల సీసా 1 కి రు 0-8-0

తేలుకాటువలన అపాయము లేదు గాని విశేష బాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశించదు. బాధ నరములవెంట పెద్దనరముదగ్గరనుండిలాగుట ప్రారంభించును. పట్టినచోటును బండపాకునటులు చేసిన, బాధ తగ్గును; ఈ ద్రావకము నసేకులు పరిశీలించిరి. ఇది విషపు ఘాటు గలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో మందు పోయబడినది. పట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ మాయమగును. మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము డిపో,

మదరాను, బొంబయి.

ఔషధములు

ఆర్షరసాయనశాల, ముక్తాల ఆయుర్వేదౌషధములకునిలయము

ఘనసారచందిని (6-2)

సెగ-ఆంటువ్యాధులకు, స్త్రీల కనుమవ్యాధులకు శ్రేష్ఠమయినది. మాత్రపుమంటనుహరించును, సీసా 1 కి రు. 1—4—0. అనుపానమునకు, దందిని అత్తరు సీసా రు. 1-0-0. పోస్టేజి వేఱు, పి.సి.ఏ. అందు కో., ఆయుర్వేదసమాజం పెరిదేపి—నెల్లూరుజిల్లా. 3

ఈశ్వర్సు రత్నపురుష

(రిజిస్టర్డు)

పుష్టి-పట్టు తగ్గించి, కండపుష్టి, బలము, రక్తము, వీర్యము వృద్ధిచేయును. 20 రోజులకు రు 1 పట్లాగుచితం.

(ఈశ్వర ఫార్మసి, పాలకొల్లు)

(22-2)

తలకు రంగువేయకుడు.

ఈ నూనెను రాచినయెడల తలవెండ్రుకల తెల్లబడవు. తెల్లవెండ్రుకలు కుదుళ్లనుండి నల్లబడి 60 యేండ్లవరకు అవిధముగానే యుండును. ప్రజరగనిచో మీ సొమ్ము యిబ్బడిగా వాపసు చేయుదుము. కొద్దిగా తెల్లబడిన వెండ్రుకలకు సీసా రు 3/- లు. ఇంకను తెల్లబడినచో సీసా రు 5/- లు. తలయంతట్తుగాని పగముగాని తెల్లబడినచో సీసాఖరీదు రు 9/- లు. ఉత్తరములు యింగ్లీషులో వ్రాయుడు.

Bal Kala Stores

P. O. Kansi Simri (Darbhanga)

ఆంధ్రగ్రంథములు

విద్యానగర సామ్రాజ్య చరిత్రము	2-0-0
కాంచన (డిటెక్టివ్ నవల)	1-8-0
విద్యానగర వీరులు	1 8-0
తెలుగు వార్షిక పంచిక	1-8-0
పసుమర్తి (ఫెదర్వైట్ చేపకు ప్రతి)	1-0-0
రామదాసు—బుద్ధ చరిత్రలు (రెండునుగలిసి)	1-4-0
భరత-గ్రుహచరిత్రలు (రెండునుగలిసి)	1-0-0
రాయలు...నాటకము ౩ భాగములు	0-12-0
వీరవిలాసము	0-12 0
అన్యాపదేశము (గీతాత్రయముతో)	0-8-0

కొని, నడివి, ఆనందింపుడు.

విజ్ఞాన వల్లిక, అనంతపురము.

జి. కన్నయ్య కంపెని,

ఇనుపపెట్టెల వ్యాపారం,

నం. 137, బ్రాడ్వే, మణ్ణడికి సమీపం. మద్రాసు.

మా పెట్టెలన్నియు మేలైన ఇనుప తేకువచేయబడి నిప్పుకు భయము లేక యుండుటకు ఫయర్ ప్రూఫ్ పెట్టెలున్ను, వివాహకాలములకు ఉపయోగమగు ఇనుపబీరో, లోనిఅర తేకుమాను పలకలు ఇమిడ్చి కావలసినవారి ఇష్టప్రకారం తయారుచేసి సరసమైన ధరకు ఇవ్వబడును. మీము గవర్నమెంటు బ్యాంకీలకున్ను, కోవాపరేటివ్ డిపార్టుమెంటు ఆఫీసులకున్ను, రైల్వే డిపార్టుమెంట్ ఆఫీసులకున్ను, నాటుకోట నగరపు ధనవంతులకున్ను, ఇతర ధనవంతులకున్ను ఇంక అనేక ఆఫీసులకున్ను సప్లయిచేయుచున్నారము. (169-35)

అద్భుతమైన మూడవవారము

శ్రీ దుర్గా కళామందిరము, బెజవాడ.

సాయంత్రం 6-30 ప్రతిదినము రెండుప్రదర్శనములు రాత్రి 9-30

1935 సం॥ అక్టోబరునెల 18-వ తేదీ శుక్రవారము మొదలు

అరోరా ఫిల్ము కార్పొరేషన్‌వారి గొప్ప తెలుగు టాకీ

సతీ

అనసూయ

ముఖ్యపాత్రధారులు:

మిస్ డి. కోటిరత్నం,	తుంగల చలపతిరావుగారు,
మిస్ డి. లీలాకుమారి,	యస్. పి. లక్ష్మణస్వామిగారు,
మిస్ డి. వెంకుబాయి,	యం. గోపాలరావుగారు,
మిస్ రంగపుష్ప చిత్ర,	యస్. కృష్ణమాచారిగారు.

బందరు శ్రీ రామానుజాశ్రమ సహాయార్థము

19-10-35 శనివారము రాత్రి 9-30 గంటలకు

బెజవాడ శ్రీ దుర్గాకళామందిరములో

బందరు రాంజీ స్కూలు శ్రీ కృష్ణ బాలనాట్యసమితిచే

శ్రీ కృష్ణతులాభారము

కృష్ణాజిల్లా కలక్టరు ఐ. యం. ఫ్రేజరుదొరగారు వారి సతీమణిగారి సమక్ష, ఆదరణక్రింద ప్రదర్శింపబడును.

అభిమాన తెల్లఱు విచ్చేసి నాటిజన అనాథబాలుర ఆశ్రమమును పోషింప ప్రార్థితులు.

టిక్కెట్లు:—రిజర్వుడు రు 3-0 0, మొదటి తరగతి రు 2 0 0, రెండవ తరగతి 1-0 0, మూడవ తరగతి 0 8-0, నాల్గవ తరగతి 0-4-0.

స్త్రీలకు ప్రత్యేక స్థలం.

నాటకంరోజు మధ్యాహ్నము 3 గంటలనుండి హోటువద్ద టిక్కెట్లు అమ్మబడును.

వేమూరి రాంజీరావు, సంస్థాపకుడు

శ్రీయుత ఉన్నవ లక్ష్మీనారాయణగారు రచించిన

మాలపల్లి

సంపూర్ణము (రివైజ్డు ఎడిషన్)

(పునర్ముద్రణము)

ఖరీదు రు 3/- లు మాత్రమే

కొలది ప్రతులే మిగిలియున్నవి కావున కావలసినవారు వెంటనే తెప్పించుకొన గోరుచున్నాము.

ఆంధ్రపత్రికాకార్యాలయము, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

S. GANESAN - - - - - Publications

50 % REDUCTION

YOUNG INDIA

By (Mahatma Gandhi)

In this second edition of "Young India" the publishers have made considerable additions and the book is brought up-to-date. Mahatmaji's articles in Young India prior to its removel to Ahmedabad have been made use of, while all the leaflets and messages on Satyagraha which Mahatmaji issued in the Stirring days of April to October 1919 and which are now not available, have been collected and incorporated in this edition. Matter relating to and subsequent to Mahatmaji's release from Prison and his hospital life has also been added.

A new feature of this edition is an unique chronological index prepared by Miss Elizabeth S. Kite that was kindly forwarded to us for our use in this edition by the Rev. J. H. Holmes of New York. Over 240 Pages have thus been added to the New edition .... Rs. 4/-

ASK FOR OUR DETAILED CATALOGUE

ANDHRA PATRIKA OFFICE, (Books Department)

6 & 7, THAMBU CHETTY STREET, MADRAS.

శ్రీ భగవద్గీత

(సంస్కృతము— తెలుగులిపి)

శ్రీ చెల్లంకొండ రామారావుగారి భాష్యార్క-ప్రకాశవ్యాఖ్యానముతో, నాలుగుసంపుటములు, దాదాపు 1420 పుటలు, రాయలుపైజు, చక్కని కాగితములు, ముచ్చటలుహర్పు అచ్చు, అందమైన అట్టబైండు. వెల సంపుటము ౧-కి రు. ౧-౮-౦.

గుంటూరుమండలములోని బమిడిపాడు గ్రామవాసులు శ్రీయుతులు కీ. శే. చెల్లంకొండ రామారావుగా రీభాష్యార్క-ప్రకాశమను వ్యాఖ్యానము వ్రాసియున్నారు. ఈభాష్యార్క-ప్రకాశము శంకరభాష్యమునకు మెరుగు పెట్టునదై యున్నది. వీరు, శంకరాచార్యులు వ్యాఖ్యానము చేయక వదలివేసిన భాగమునకు వ్యాఖ్యానమును, వారు వ్యాఖ్యానముచేసిన భాగమునకు పదాన్వయమును గావించిరి. సంస్కృతమున కొంచెము ప్రవేశముగలవారు గూడ సులభముగ నర్థముచేసికొనదగినంత సులభశైలిలో నీవ్యాఖ్యానము వ్రాయబడియున్నది. అందరును ఈ గ్రంథమును జదివి గీతల పరమార్థమును దెలిసికొని యానందింతురుగాక!

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

జ్యోతిషము

లకోటాప్రశ్నలు:- కనుకనీళ్ల లోని రప్రశ్నలకు ఫలితములు దక్షిణసహితముచే వ్రాసి పంపుటకు రు. 1-8-0. పంచిర ఫలితం గలవారికి రు. 1-8-0. (12-2)

వేమూరి సోమేశ్వరశర్మ,

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, కాకినాడ.

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ

వీరు చరకసంహిత సంపూర్ణమును మూడు భాగములుగ ఆంధ్రీకరించిరి.

సూత్రస్థానము 4-0 0

చికిత్సాస్థానము 6-0-0

సూత్రపట్టము 5-0-0

నవరత్న బంగారు నగలకు

శ్రీలక్ష్మీజ్యూయెలరీ కంపెని,

ఎన్నెనిలక్ష్మీనారాయణ దాదరి

(7-2) ప్రొప్రైటరు, బెజవాడ 2

మానసోల్లాసినీ మాత్రలు

30 మాత్రలు 0-10-0

(పది అణాలు)

వెల సులభము! గుణ మధికము!!

(పోస్టుఖర్చులు ప్రత్యేకము)

శరీరములో ఉష్ణాధిక్యముచే కలిగెడి పైత్యకాలకు ఈమాత్రలు దివ్యామృతము. ఆకర్ణము, అరుచి, ఆవులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము, వెక్కిళ్లు, సర్వాంగములయందు జలతుతము, పిక్కలు, పార్శ్వములు, శిరస్సు, వేళ్లు, అస్థులు మొదలగు వానియందు గలిగెడి నొప్పులను బోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు దెచ్చును.

ఈమాత్రలు మేహవాతినొప్పులను వెంటనే మాన్పును. ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుభవ జ్ఞానమధ్య మనుబంధేతను పరపుహంపక్రియ యని చెప్పవచ్చును. ఒకసారి వాడిచూచిన నిజము తెలియగలదు.

చిరునామా:—

ఆయుర్వేద వైద్యశాలయం

ఎలకుర్లు పోస్టు, నిడుమోలు, (కృష్ణాజిల్లా)

(150-2)

మా సిమ్లాలేఖ

(మా ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, అక్టోబరు 12 —

సిమ్లానుండి అధికారపర్గ నిష్క్రమణము అప్పుడే ప్రారంభమాయెను. ప్రస్తుతము సిమ్లాలో గవర్నరు - జనరలు మంత్రివర్గములో ఇద్దరే ఉన్నారు. 'లా మెంబరు' ఎస్. ఎస్. పర్కారు వాణిజ్యశాఖాసభ్యుడు, చౌదరి మహ్మదు జఫరుల్లాగార్లు వారి స్వగృహములకు కలకత్తా, లాహోరు నగరముల కేగిరి. పంజాబులో ఆరామములకు ఫలవృక్షములలో గూడుగొన్న తోటలకు ప్రసిద్ధిగాంచిన కూలూలోయ కు జమ్ములాగారు పోవచ్చునని తెలుసుకొనుచున్నారు. శీతకాలపు రాజధాని కేగుటకుముందుగనే ఇచటి కేగవలని తెలియుచున్నది. ఆర్థికసభ్యుడు సర్ జేమ్సు గ్రిగ్సుగారు కాశ్మీరురాజ్య రాజకీయ కార్యదర్శి సర్ జెఫ్రాండ్ ఫ్లాన్సీ గారితో కాశ్మీరులో సెలవు గడపుతున్నారు. ఈ బి సమావేశమున కార్యభారమునంతను సర్ హెన్రీ క్రెయికుగారు ఆరోగ్యమార్జనకు దార్జిలింగుకేగిరి. ఒక్క సర్ ఫ్రాంకు నాయిస్ గారు మాత్రము పారిశ్రామిక కార్మిక శాఖాసభ్యుడు శాలువు సూపనుల సెలవుమీద ఇంగ్లాండు కేగి తిరిగి సిమ్లాకు వచ్చిరి.

ప్రభుత్వ సెక్రిటేరియటు మార్పులు

21 తేదిని న్యూఢిల్లీకి ఇండియను సెక్రిటేరియటు మరలను ఎందరో ఉద్యోగులమార్పుకల్గును. దేశీయ కార్యదర్శి హోటుగారును విదేశాంగ కార్యదర్శి మెట్కాఫుగారును వారి పదవులకు మరల స్వీకరించెదరు. ఇంగ్లండునుండి తిరిగి వచ్చిన హైదరీగారు విద్యాశాఖా సంయుక్త కార్యదర్శిపదవిని స్వీకరించిరి. ఈ శాఖలోనే ఆతడు మూడుసంవత్సరములు డిప్యూటీ కార్యదర్శిగ నుండెను. ఇండియా ప్రభుత్వమునకు విద్యాశాఖాధికారిగనుండిన ప్లాథాంగారు చాలకాలము సెలవుమీద గురువారము బయల్దేరిపోయెను. ఖాయపు అధికారి సర్ జార్జి అండర్సనుగారు తిరిగివచ్చి ఈ పదవిని వహించిరి. ఆంధ్రదేశమునకు బదిలీచేసిన తిరిగి ప్లాథాంగారు ఈ పదవినే స్వీకరించుటకు మరల సిమ్లా సమావేశమునాటికి వచ్చెదరు. శాసననిర్మాణ శాఖా కార్యదర్శి సర్ ల్యాన్సీలాటు గ్రాహంగారు నవంబరు రెండవతేదిని సెలవుమీద ఇంగ్లండుకేగెదరు. ఈ శాఖలోనే స్టేటు కవున్సిలులోను సంయుక్త కార్యదర్శిగ నుండిన స్పెన్సుగారు ఇతని స్థానము నాక్రమించెదరు. ఏప్రిల్ అనంతరము, ల్యాన్సిలాటుగారు నూతనముగ నిర్మింపబడిన సింధురాష్ట్రమున కేగెదరు. సింధు రాష్ట్రపు ప్రథమగవర్నరుగ ఇతడు నియమింపబడును. రైల్వే ఆర్థికాధికారి పి. ఆర్. రావుగారే మొదటి భారతీయుడు. రావుగారు కూడ సెలవుమీద జపానుకు పోవుచున్నారు. ఇండియా ప్రభుత్వ పారిశ్రామిక కార్మిక శాఖలో డిప్యూటీ కార్యదర్శిగ నుండిన వి. రామకృష్ణగారి ఉద్యోగము 23 తో పూర్తి యగును. కాని ఇరాకహోదాతో తిరిగి ఆయన ఇండియా ప్రభుత్వ ప్రధాన కార్యాలయమునకే వచ్చెదరనుకొనుచున్నారు ప్రధాన కార్యాలయమున భారతీయులను "ఎంతవరకు నియమించుచున్నారో దినివలన తెలిసి అట్టి దుర్భరము తొలగుటకు ఈ మార్పులను తెలిపితిని. రాజకీయ విదేశాంగ శాఖలో నియమించబడిన ఆకలపుడి సేనుగారు (ఐ. సి. ఎస్.) ఒక్కరే భారతీయులు. క్వెట్టా భూకంపమును గూర్చి నియమించబడిన ట్రైయిను గారికి సహాయమొనర్చుటకై ఇతడు నియమించబడెను. ఇతడు తనరాష్ట్రమగు పంజాబుకేగి అపుడే తన ఉద్యోగమును స్వీకరించెను. న్యూఢిల్లీలో సెక్రిటేరియటు సిబ్బంది అంతయు క్రొత్తదిగా నుండునని పూర్తిగా సాహసంతమైన మార్పులు తెలుపగలవు. ఎన్ని మార్పులను గాంచినను ఉన్నత పదవులలో భారతీయు లుండరు. ట్యాల్లెంటుగారు దీపాలు కార్యనిర్వాహకవర్గ సభ్యుడుగా చేరగానే ఇండియా ప్రభుత్వ ఆర్థిక శాఖలో సమష్టికార్యదర్శిపదవి భారతీయునకు ఇవ్వబడునని తెలియుచున్నది. కాని ఇది నిశ్చయింపదగినది కాదు. ఏమన, అట్టి పదవులను భారతీయుల కీయరు. సర్ లాన్సిలాటు గ్రాహముగారు నిష్క్రమించుటచే కలుగు మార్పులవలన శాసననిర్మాణ శాఖలో వైస ఏస్సరు భారీలో తగిన భారతీయునిగాదిని నియమించెదరేమో చూడవలసి యున్నది.

ప్రస్తుత పరిస్థితులు

ఇండియా ప్రభుత్వమున సైన్యేతర విదేశాంగ రాజ్యాంగ ఆర్థిక దేశీయ వర్తక పారిశ్రామిక కార్మికశాఖలయందు ఇంతవరకు ఐ. సి. ఎస్. ఉద్యోగములలో భారతీయులెవరును లేరు. చిన్న ఉద్యోగములందుమాత్రము ఏ డిప్యూటీ కార్యదర్శిగనో సహాయ కార్యదర్శిగనో భారతీయులు నియమింపబడుచుందురు. సంస్కరణములు శాఖలో ఒక్క భారతీయుడుకూడ లేడు. ఇకేవలమాత్రము ప్రత్యేకపనిమీద ఒకరిని నియమించిరి. ఇది ఎంతయు శోచనీయము. కాలక్రమమున పరిస్థితులు మరింత పొడచూపుచున్నవి నూతన సంస్కరణ రాజ్యాంగవిధానమున పరిస్థితులు మరింత అధ్వాన్నముగా నుండును. ఈవిషయమై ఎన్నిసారులో సాక్ష్యశాసనసభలో ప్రశ్నించితి. కాని నిష్ప్రయోజనమాయెను.

పంజాబు ఉప-ఎన్నికలు

జలంధర ఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థికిని జాతీయుడగు అభ్యర్థికిని పోటీ జరుగుచున్నది. ఈ ఎన్నికఫలితముకై సిమ్లాలో అధికారులు అసక్తితో ఎదురుచూచుచున్నారు. అసెంబ్లీలో కాంగ్రెసువిజయము నిరోధకవర్గములకు ప్రోత్సాహము నొసగునో లేదో యనియు లేక కులకక్షలు లింకను పంజాబులో ఇంకను బలముగ నున్నవేమో యనియు ప్రభుత్వమువారు తెలిసికొనుటకు కుతూహలపడుచున్నారు. కాంగ్రెసువారు కాంగ్రెసునకు పట్టుకొమ్మయగు రెయిలాడా హంపరాజుగారిని నిలబెట్టిరి. వీరిజయమునకు కాంగ్రెస్ వారు సర్వశక్తులను ధారపోయుచున్నారు. పర్గాటు వల్లభాయిపటేలు శ్రీయుత భూలాభాయిదేశాయి మున్నగువారిజయులు తమతిమరాష్ట్రీయులనుండి జలంధరునకు వచ్చి ప్రచారమును సల్పి నియోజకవర్గమును హెచ్చరించుచున్నారు. ఓటర్లు మన కాంగ్రెసు అభ్యర్థినే ఎన్నుకొనుడని కోరుచున్నారు. జాతీయపక్షమునకు తరపున లాలారాము ప్రసాదుగారు నిలబడిరి. ఇతడు పండిత మదన మోహనమాలవ్యా, ఆనీబీసంట్ మహాశయులపై ఆధారపడియున్నారు. మాలవ్యాగారు అభ్యర్థులను నుండియు జలంధరు ఓటర్లకు లేఖలను పంపినను నుండి రాయుచు లాలారాము ప్రసాదుగారిని ఎన్నుకొనవలెనని కోరుచున్నారు. రెండు ప్రత్యేకసాంఘిక ప్రాతినిధ్యపుతీర్పును మరల లేవనెత్తిరి. ఇది ఈ ఎన్నికలకు వర్తించదు. అంత ముఖ్యమైనది కాదు. ఇండియా ఆక్టు ఆమోదింపబడినపిదప పీనికి తావే లేదు పంజాబులో కాంగ్రెసు పలుకుబడి తగ్గుదలలో నున్నది. ఇచట కులకక్షలు తీవ్రముగ నున్నవి. అందుచే కాంగ్రెసు ఎన్నికఫలితము ఎంతయు ముఖ్యముగ తలంచబడును. కాంగ్రెస్ అభ్యర్థికి విజయము కలుగునని ఇతరులు వార్తలు ధైర్యము కలుగజేయుచున్నవి.

అఖిలభారత కాంగ్రెస్ సంఘసభ

మద్రాసులో జరగబోవు అఖిలభారత కాంగ్రెస్ సంఘసభనుగూర్చి గూడ సిమ్లాలో రాజకీయ చర్చలయందు తల పెట్టుచున్నారు. అసంబ్లీ చర్చల ఫలితముగ ఈ సభ గాలెట్టి తీర్మానములను గాంచితరో యని ప్రభుత్వమువారు కూడ తెలిసికొన కుతూహలపడుచున్నారు. కాంగ్రెస్ వారు అధికార స్వీకరణమునగూర్చి ఏమి చేయుదురను విషయము మరల ప్రాముఖ్యమును గాంచినది. అసంబ్లీ రాష్ట్రీయశాసనసభలకు కాంగ్రెసువారు ఎన్నికలకు నిలుచుటకు నిశ్చయించుటచే వారు అధికారమును స్వీకరించెదరని ప్రభుత్వమువారు తలచుచున్నారు. కాని రాబోవు నవంబరు ఎన్నికలలో కాంగ్రెస్ వారు విజయము గాంచజాలరని ప్రభుత్వమువారు ఊహించుచున్నారు. అధికారులు ఈ విషయమై శ్రద్ధను వహించుటలేదు. పరేకనిపెట్టి చూచెదము గాక యన్నటులు నున్నారు.

శ్రీ బాలభక్త సమాజము

కంబాలుపేట, రాజమహేంద్రవరము

15 వ వార్షికోత్సవము 13-10-1935

హరిజనుల నీతి, మత, సాంఘిక, ఆర్థిక, పారిశ్రామికాదివిషయములపై సేవజేయుటకై స్థాపించబడిన పైసమాజముయొక్క 15 వ సాంవత్సరికోత్సవము 13-10-1935 సం॥ లేదీ ఆదివారము మిక్కిలి వైభవముతో జరిగెను.

సాయంత్రము 5 గంటలకు సమాజమందిరమున బహిరంగసభ కంబాలుపేటకు పంచాయితీ పెద్దలగు మహారాజశ్రీ కట్టా సూరయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడెను.

పందెములలో గెలుపు పొందిన హరిజన బాలబాలికలకు బహుమతులు లీలసబడెను. బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టబడెను.

సమాజ కార్యదర్శి మ. రా. శ్రీ నేలపూడి సూర్యనారాయణగారు గత సంవత్సర నివేదికను చదివిరి.

తదుపరి జాలా రంగస్వామి తాడేపల్లి తాతయ్య, పోతుమూరి వెంకటస్వామి, కందనాల అప్పారావు గార్లు సమాజము, దాని విభిన్నకార్యములు గురించి ఉపన్యసించిరి. అధ్యక్షులు, అధ్యక్షోపన్యాసమునోను, కార్యదర్శి వందన సమర్పణములతోను సభ ముగిసెను.

ఈ సంవత్సరము కార్యనిర్వాహక వర్గముగా నీ దిగువవారు ఎన్నుకొనబడిరి.

మ. రా. శ్రీ జాలా రంగస్వామిగారు అధ్యక్షులు, మొట్టాడి నాగభూషణముగారు ఉపాధ్యక్షులు, పోతుమూరి వెంకటస్వామిగారు కార్యదర్శి, సుమ్మకి జా. కి రామయ్య లైబ్రిరియన్ అను సహాయ కార్యదర్శి

తాడేపల్లి తాతయ్య మూరె గోవిందరాజులు నేలపూడి సూర్యనారాయణ, కట్టా సూరయ్య, పుట్టా లక్ష్మణస్వామి, కప్పల వీరవెంకన్న శ్రీమతి జాలా మంగమ్మగార్లు కార్యనిర్వాహక సభ్యులు.

నూతనముగా యెన్నుకొనబడినవారు పాతపద్ధతులపై సమాజమును నడిపి స్వజాతీయాభివృద్ధి కనితరముగ కృషి సలుపుదురు గాత యని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

నేలపూడి సూర్యనారాయణ,
కార్యదర్శి

సంపూర్ణ సహస్రావధానము

(సింగరేణి గాలి యూరీస్)

ఈనెల 11, 12, 13 తేదీలలో సింగరేణి గాలి యూరీస్ (సెక్కా) శ్రీ విష్ణుసీమాహాలులో రాధాకృష్ణపరమహంసస్వామి వార్ల ఆధిపత్యముక్రింద సహస్రావధాన చతురానవద్యనేక బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి గారిచే సంపూర్ణసహస్రావధానము నవీజయముగా ప్రవర్తింపబడినది. (ఇ. వి.)

కాంగ్రెసు కార్మిక సబ్‌కమిటీల సమావేశము

ఏల జరుగలేదు?

కాంగ్రెసుతరపు ప్రకటన

మదరాసు, అక్టోబరు 17: —

కాంగ్రెసు వర్కింగుకమిటీ కార్మిక పరిస్థితుల తెలుసుకొని తనకు నివేదించుటకై ఒక సబ్‌కమిటీని నియమించియుండెను. ఆ సబ్‌కమిటీయు కార్మికుల జాయింటు బోర్డుయొక్క సబ్‌కమిటీయు కలిసి మద్రాసులో సమావేశమగునట్లు కార్మిక నాయకులు లగు రాయిగారి సమ్మతితో నిర్ణయింపబడెను.

జరుగని కారణము

కార్మిక నాయకులగు రాయికరుగారు తుదకు అంగీకరింపక పోవుటవలనను, గిరిగారును ఇతరులు రాకపోయిన తాముమాత్రమువచ్చి ప్రయోజన మేమి యనుటవలనను ఈ సంయుక్తసమావేశ మాగిపోయెనని కాంగ్రెసుతరపున ఆచార్య కృపాలినీగారు ప్రకటించిరి.

కృపాలినీగారి ప్రకటన

రాయికరుగారు చెప్పగా, మద్రాసులో అఖిలభారత కాంగ్రెసుకమిటీ వర్కింగుకమిటీలు సమావేశమగువరకు కార్మిక కాంగ్రెసు సబ్‌కమిటీలు కలిసి మద్రాసులో సమావేశమగునట్లు నిర్ణయింపబడెను. రాయికరుగారు, సంయుక్త సమావేశములో చర్చింపవలయు అంశములను తెలియబరచుచు అక్టోబరు 1 తేదిని ఒక లేఖవ్రాసిరి. ఆ అంశములలో మొదటిది, కాంగ్రెసు సబ్ కమిటీయొక్క విధులను, నిర్ణయించుట. "ఈ విధులను కాంగ్రెసు వర్కింగుకమిటీ ఇదివరకే నిర్ణయించెను పారిశ్రామికాలయములలోని కార్మికుల సమస్యలను తెలుసుకొనుచు వర్కింగుకమిటీకి నివేదించుట సబ్‌కమిటీ కర్తవ్యమని నిర్ణయించెను. (1) కావున ఆ విధులను మరల నిర్ణయింపవలయదు. (2) చర్చించు సమస్యలపైన సంయుక్తసమావేశములో తీర్మానములు చేయరాదు, వోట్లు గైకొనరాదు. ఈ మరతులను దాటుట సబ్‌కమిటీవారా మితిమీరుట యగును." (సబ్‌కమిటీ తీర్మానములు చేయరాదు. తన్నునియమించిన కమిటీకి తన అభిప్రాయము నివేదికరూపమున మాత్రము తెలియచేయవలెను.) అని నేను 4వ తేది ఉత్తరము వ్రాసితిని. 8వ తేది నేను వార్తాపత్రికలు చదువగా రాయికర్ గారిని కలిసికొనగా, తాము పంపినది అవశ్యదర్శనీయమగు ప్రణాళిక గాను. అవిషయముల చర్చించవచ్చునని ఊరికే సూచించితిని అని చెప్పి మరతుల కొప్పుకొని మద్రాసున కొప్పుకు రావలెనని 14 వ తేదీ వచ్చిన పొత్యుగుగా నుండునని నేను చెప్పితిని.

మరతులు నచ్చలేదా?

నాలేఖయు నేను వారిని కలిసికొని మాట్లాడినదియు సంతృప్తికరముగా లేనందువల్ల రాయికర్ గారు మద్రాసుసమావేశమునకు పోరని యుసైటెడు ప్రెస్ వార్త ప్రకటింపబడెను. నాతో కలిసినప్పుడు మరతుల కంగీకరించి, ఇప్పుడు మనసుమార్చుకొనుట ఏ? మరతులకు లోబడి పారిశ్రామిక కార్మికులను గూర్చిన అన్నిసమస్యలను చర్చింపవచ్చునని 12 వ తేదీనే తూయికిరుగారికి లేఖ వ్రాసితిని.

మద్రాసుకు నేను 14 వ తేది వచ్చితిని. కార్మికవాయకులను గిరిగారు నేను 12 వ తేది పంపినలేఖ చేరక ముందే రాయికరుగారు వారికి వ్రాసియున్న లేఖప్రకారము నన్ను 15 వ తేదీ కలుసుకొనిరి. అన్ని విషయములను వారికి తెలిపితిని. సబ్‌కమిటీల కంతకన్న అధికారములేదు. కాంగ్రెసు సబ్‌కమిటీకే అనగా, కార్మిక సబ్‌కమిటికిని దానిని నియమించిన జాతీయకార్మిక యూనియను ఫెడరేషనుకు, అఖిలభారత కార్మిక ఫెడరేషనుకు అభిప్రాయము నివేదించుటకే గాని తీర్మానములు చేయుటకు అధికారములేదని తెలిపిరి. కాంగ్రెసు సబ్ కమిటీ విధులను చర్చింపరాదనుట కంగీకరించిరి చర్చించు అంశములు రెండు సబ్ కమిటీలు కలిసియే నిర్ణయించుకొనవలెనని తెలిపిరి కాని ఫలాని విషయము చర్చింపవలెనని ఏ సబ్‌కమిటీయైన సూచించవచ్చునని రి. అన్ని విషయములలోను అంగీకారము కుదిరెను. కార్మిక సబ్ కమిటీ సభ్యులుగా రావలసిన ఇతరులను మణిబెన్ కారా, నింబ్కరు గార్లనుతో డ్కాని తాము కాంగ్రెసు సబ్‌కమిటీతో చర్చింతుమని, గిరిగారు తరువాత కాంగ్రెసు సబ్ కమిటీకి తెలుపుకొనిరి. మణిబెన్ కారా నింబ్కరుగార్లు రాలేదు. తరువాత వచ్చినవార్తలో గిరిగారు సంయుక్తసమావేశమునకు రారు. ఏమన మొదటే నిర్ణీతకార్యక్రమము లేనిచో చర్చించి ప్రయోజనము లేదని వారికి తోచినదిచెప్పెను.

గిరిగారి నడుకగా ఆ వార్త తనకు తెలియకుండనే ప్రకటింపబడినదిరి, నిజము కాదనిరి. మణిబెన్ కారానింబ్కర్ గార్లు వచ్చుట లేదనియు, వారు వచ్చియుండిన మాతో నవీన విషయముల చర్చించి యుందు మనియు తెలిపిరి. కాని రాయికరుగారి ఇతర కార్మిక ప్రతినిధులు (మణిబెన్, నింబ్కరు) గాని రాకపోవుటవలన తాను చర్చించి ప్రయోజన ముండదనిరి. కావున ఈ సంయుక్తసమావేశమును వాయిదావేసి, మరియొకమారు జరుపవలెనని నూచించిరి.

ఎం. తిమ్మరాజుగారు ఐ. సి. ఎస్.
బారిస్టరు

ఇటీవల లండనులో జరిగిన ఐ. సి. ఎస్. పరీక్షలం దుత్తీర్ణులయిరి. తణుకు తాలూకా గోపేరు కాపుర్రస్థులగు మంతెన లక్ష్మీనరసింహరాజుగారి కుమారులు. క్షత్రియ కుటుంబమున ప్రథమ ఐ. సి. ఎస్. ఉద్యోగులు వీరే.

మంతెన తిమ్మరాజుగారు (ఐ. సి. ఎస్.)

తిమ్మరాజుగారు ఐ. సి. ఎస్. పరీక్షలో విజయము గాంచిరి. వీరి తణుకుతాలూకా గోపేరు గ్రామకాపరస్తులు. మంతెన లక్ష్మీనృసింహరాజుగారి ద్వితీయపుత్రులు. లండనులో న్యాయవిద్యలయమున బి. ఏ. ఆనర్సుపట్టమును బడసికొని, బారిస్టరు పరీక్షలో కూడ కృతార్థులైరి. పిదప ఈసంవత్సరము అక్టోబరునెలలో ఐ. సి. ఎస్. పరీక్షయందు ఉత్తీర్ణులైరి.

ఐ. సి. ఎస్. పరీక్షయందుత్తీర్ణులైన ఆంధ్రక్షత్రియులలో వీరే ప్రథములు.

మదరాసు ఆంధ్రక్షత్రియసంఘమువారు 14 తేదీని న్యాయవాది పెమయ్య సత్యనారాయణరాజుగారి గృహమున సమావేశమై త్రితిమ్మరాజుగారిని వారి విజయమునకై అభినందించుచు తమ సంతసమును వెలిబుచ్చిరని మద్రాసు ఆంధ్రక్షత్రియసంఘ కార్యదర్శి పెమయ్య సత్యనారాయణరాజుగారు తెలుపుచున్నారు.

పిఠాపురము

(స్వకీయ విలేఖరి)

హైస్కూలు వార్షికోత్సవము

పిఠాపురము, అక్టోబరు 15:—

14-10-35 తేది సాయంకాలము 4 గంటలకు ఆర్. ఆర్. బి. ఆర్. హైస్కూలు వార్షికోత్సవము శ్రీ యువరాజావారి జన్మదినోత్సవ సందర్భమున మ-రా-శ్రీ చిల్లరిగెడ్డి గోగయ్యపంతులుగారి (ఎట్టేలు ఆసిస్టంటు దివాన్ గారు) అధ్యక్షతను జరుపబడెను.

హెడ్మాష్టరుగారు స్కూలు యొక్క రిపోర్టును జదివిరి. ఎడమండ్ల సూర్యనారాయణము ఏ. ఎల్. టి. గారు, ఉత్సవాంగమై తాము కొన్ని దినముల నుండి బాలురచే జేయించుచున్న వ్యాయామక్రీడల గూర్చిన విశేషములం గూర్చి యుపన్యసించిరి. పిమ్మట నీ హైస్కూలునందే ప్రారంభము నుండియు జదివి బి. యె. ప్యాసైయిపుడీ హైస్కూలు ననే యుపాధ్యాయులైన మల్యాల కామేశ్వరరావుగారు, స్కూలుయొక్క పూర్వపు పరిస్థితులకు ప్రస్తుత పరిస్థితులకు గల భేదముల గూర్చి యుపన్యసించిరి. స్కూలు పండితులగు, సి. హెచ్. అద్వైత బ్రహ్మశాస్త్రిగారు పద్యములం జదివిరి. విద్యార్థియగు, ఆర్. వి. యస్ సత్యనారాయణ తన విషయమున మాటలాడిన విమ్మటను, అధ్యక్షులు ఆయా విషయములలో సుతీక్షులైన బాలబాలికలకు బహుమతులొసంగిరి.

పిమ్మట అధ్యక్షుల యంతోపన్యాసముతోను హెడ్మాష్టరుగారను, సి. హెచ్. భీమసేనరావు బి. ఏ. యల్. టి. గారి వందనములతోను సాయంకాలము 5½ గంటలకు సభ ముగిసెను.

యువరాజ జన్మదినోత్సవము

ఈ జన్మదినమునాడు సుమారు 500 మంది వికలాంగులకు మహారాజావారు బట్టలు పంపించి భోజనోపకరణముల నొసంగిరి.

వేదాంతోపన్యాసములు

మా పట్టణమునకు హఠాత్తు 16 9-35 తేదిని శ్రీశ్రీ పరమహంస శంకరానందస్వాములవారు వేంచేసి పురజనుల కోరికపై దేవీ నవరాత్రముల నిటనే జపి ప్రతిదినము సాయంకాలము శ్రీ వేణుగోపాల స్వామివారి యాలయమున వేదాంతోపన్యాసములం జేయుచున్నారు. వారి యుపన్యాసములు కాలానుగుణముగా నుండుటచే బహుజనుల నాకర్షించుచున్నవి.

తాడేపల్లిగూడెం పురపాలకబోర్డు ఎన్నికలు

ఈబోర్డు ఎన్నికలం కాంగ్రెసు, జస్టిసుపార్టీలను పద్ధతిపై జరుగలేదనియు, గెలిచిన అభ్యర్థులు ఏపార్టీకి జనాబుదారులు కారనియు నూరు తాడేపల్లిగూడెంనుండి కొందరు ప్రముఖులు తెలియజేయుచున్నారు.

పత్రికావిలేఖరుల వార్షికోత్సవము

సి. వై. చింతామణిగారిరాక

18 వ తేదీని పండిత మాళవ్యాగారి పటమును వెల్లడించెదరు

బెంగుళూరు, అక్టోబరు 15:—

అలహాబాదులో లీడరుపత్రికా ప్రధానసంపాదకులను ఆంధ్రులనగు సి. వై. చింతామణిగారు మైసూరు విశ్వవిద్యాలయ పట్టప్రధాన సభలో నుపన్యసించిరి. మైసూరులో మరి రెండు మూడు ఉపన్యాసముల నిచ్చిరి. వీరు రేపు బెంగుళూరుకు వచ్చెదరు. కన్నడ దైనికపత్రికయగు తాయినాడు పత్రిక వార్షికోత్సవసందర్భమున చింతామణిగారు పండిత మదన మోహనమాలవ్యాగారి పటమును వెల్లడిచేసెదరు. 19 వ తేదీని బెంగుళూరునుండి మదరాసు వెళ్లెదరు.

మైసూరులో

పత్రికావిలేఖరులవార్షికోత్సవము

ఈ నెల 8 వ తేదీ ఉదయమున మైసూరులో రంగాచార్యులు మెమోరియలు భవనమున పత్రికావిలేఖరుల వార్షికోత్సవసభ జరిగినది. ఆసభకు చింతామణిగారధ్యక్షత వహించిరి.

"ఆదర్శ పాయులను మహారాజుగారియొక్కయు దివానుగారియొక్కయు పరిపాలనమునందు మైసూరు సంస్థానము చాల అభివృద్ధి బడసినది. బ్రిటిషు యిండియాలో నివసించువారి కిని మిక్కిలి సంతసప్రదము. చాలమంది సంస్థాధిపతులతో నాకు పరిచయములకలదు. మైసూరుమహారాజుగారు దైవభక్తులు, శీలవంతులు, ప్రజానురక్తులు. నిన్నను శ్రీ వారి విజయదశమి ఉత్సవమును చూచుటకు నాకవకాశము కలిగినది. అందువలన నాకు కలిగిన ఆనందమును నేను వర్ణించుట కశక్తుడనుగా నున్నాను. లక్షలకొలది ప్రజలు వీధులలోను మేడలమీదను నిలచి ఆనందపరవశులై మహారాజు పట్ల తమకుగల అసాధారణమగు రాజభక్తిని చెల్లించిరి. ఈ ఉత్సవమును చూడగా ప్రాచీనకాలమునందలి హిందూ రాజులపరిపాలనము నాకు స్మరణకు వచ్చినది. దేశీయ సంస్థానము లన్నిటిలోను మైసూరులోని పత్రికలు ముందుకు వచ్చుచున్నవి. ఇవుడున్న పత్రికా శాసనముల పత్రికల అభివృద్ధికి నిరోధకములు గానున్నవి. నేను లీడరు పత్రికలో యీ శాసనములపట్ల అసమ్మతిని చెల్లించితిని. ఈసంస్థానములోగూడ నిట్టి శాసనములకు అవకాశము లేకపోలేదు. పత్రికా సంపాదకులు తమ పత్రికలలో సామ్యముగా వ్రాయుచు యీ శాసనము పట్ల తమ అసమ్మతిని చెల్లించుచుండవలెను. భారత పత్రికాధిపతులును పత్రికా విలేఖరులును పరస్పర సహాయ మొనరించుకొనుచు కార్యరంగమున ప్రవేశింపవలెను.

ఇపుడు సామాన్యముగా సంపాదకులును విలేఖరులును సరిగా పనిచేయుట లేదు. పత్రికల యజమానులకును, విలేఖరులకును, ముద్రాపకులకును లోపాటులు జరుగవలెను. ప్రతిదినమును చెలువడునట్టి పత్రికలకు వ్రాయువారు పత్రికా నిర్వహణమునందు పరిణతి శిక్షణమబడక శ్రద్ధగా పనిచేయవలెను. కలకత్తాలో జరిగిన పత్రికాధిపతుల సభలో పత్రికలవారిని తరిమివేయుటకు ఒక విద్యాసంస్థ నేర్పరుపవలెనని కొందరు సూచించిరిగాని అది ఆమోదింపబడలేదు. పత్రికోద్యోగులకు పరిణతి శిక్షణముండవలెను. వారికి పుడు తగిన వేతనములు లభించుటలేదు పత్రికాధిపతులు వీపట్ల న్యాయముగా ప్రవర్తింపవలెను. విలేఖరులు పత్రికోద్యోగులు మన్నలవాగందురును తమ కర్తవ్యములను సరిగా నెరవేర్చుచుండవలెను. పత్రికలను చదువవలెనను నాసక్తి ప్రజలలో చాల నధికమైనదే గాని పత్రికల ఆర్థికస్థితి బాగుపడదు. ప్రజలలో విద్య బాగుగా వ్యాపించినచో వారు పత్రికలను హెచ్చుగా చదువుచుందురు. దినినిగూర్చి మనదేశమున దేశభాషాపత్రికా లధిక మగు ప్రచారమును జరుపవలెను.

1903 లో సురేంద్రనాథబెనర్జీగారు రాయిటరు తంతివార్తలను తెప్పించి తన పత్రికలో ప్రకటించినపుడు అది మనదేశీయులకు మిక్కిలి గొప్పవిషయముగా కనబడెను. మదరాసులో హిందూపత్రికకు వెనుక కలకత్తా బొంబాయి నగరముల నుండి 15 రోజులకొకసారి ఉత్తరములద్వారా వార్తలు వచ్చుచుండెను. తరువాత హిందూపత్రికవారు తంతివార్తల మూలకముగా వార్తలను తెప్పించి ప్రకటింపసాగిరి. అనియొక గొప్ప సంగతిగా ప్రజలపుడు తలపసాగిరి ఇపుడు పత్రికలకు సౌకర్యములు చాలఅధికమైనవి. స్థితిగతులు మారినవి. గత 35 వత్సరములలోను మన దేశమున పత్రికలసంఖ్య చాలహెచ్చినది. ఎన్నికష్టములు వచ్చినను మనవారు ధైర్యముగా పత్రికలను నాగించుచునే యున్నారు. ఇటుపైని పత్రికలస్థితి యింకను బాగుపడును. మైసూరుపత్రికల వారి విషయమున చాలశ్రద్ధబూని తమ సంస్థానము యొక్క గౌరవమును నిలబెట్టవలెను. ఫెడరేషను ప్రభుత్వము రానున్నది. నూతన రాజ్యాంగ విధానము అసంతృప్తికరముగా నున్నదని ప్రజలు తలచుచున్నను అది రాకనూనదు. దీనినిగూర్చి పత్రికలవారు చాలశ్రద్ధగా పనిచేయవలెను." అని చింతామణిగారు నుడివిరి. విలేఖరులను గూర్చి చాల విషయములను తెలిపిరి. (ఇ. వి.)

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా

మదరాసు ఎలెక్షనులు

ఒక మనవి

రిజర్వుబ్యాంకు మదరాసు బోర్డు ఎలెక్షనులు మదరాసు విక్టోరియా పబ్లిక్ హాలులో నవంబరు నెల 13-వ తేదిని జరుగును. వోటింగు స్వయముగానాని ప్రాక్సీద్వారానాని చేయవచ్చును. వోటింగులో సింగిల్ ట్రాన్స్ఫరబిల్ వోటు పద్ధతి యవలంబింప బడును. అధమ పక్షము అయిదుషేర్లు కలిగి ఆరునెలలుగా మదరాసు రిజస్టరులో నున్న షేర్ హోల్డరుల కందరకును వోటు కలదు.

తిరువాన్కూరు దివానుగాను, మదరాసు రెవిన్యూబోర్డు మెంబరుగాను, పుణెలోని సంస్థానము అర్థిక స్థైర్యమను కాన్సిలు ప్రెసిడెంటుగానూ చిరకాలము బాధ్యతతో కూడుకొన్న యున్నతోద్యోగములు చేసి, రిటైరైన తరువాత ఇంపీరియల్ అగ్రికల్చరల్ రిసర్చ్ కౌన్సిలు మెంబరు షిప్పు, మదరాసు సెంట్రల్ కోవాపరేటివ్ బ్యాంకు మార్టిగేజ్ బ్యాంకు (లిమిటెడ్), పెంబరుషిప్పు మొదలైన పదవులు వహించి, లోకోపకారకములైన యువ్యవస్థలలోను సంస్థలలోను మిక్కిలి యుక్కరతతో పరిచేసిన నేను, రిజర్వుబ్యాంకు మదరాసుబోర్డు డైరెక్టరు షిప్పు ఎన్నికలకు అర్థిగా నిలుచుటకు సాహసించుచున్నాను. ఈపదవిలో ప్రజాసేవచేయగలనను విశ్వాసాపేక్షతే నన్నిందుకు ప్రోత్సాహపరచినవి.

మదరాసులో వచ్చెడి నెల 12 వ తేదిని పోలింగునకు హాజరుకాదలచిన షేరుహోల్డరులను నాకు తమ మొదటి ప్రిఫరన్సువోటును దయతో నిమ్మని ప్రార్థించుచున్నాను. వైటియాల్ షేరుహోల్డరులను తమ ప్రాక్సీని నాకనుకూలముగా, నాకు మొదటి వోటు నిమ్మనికోరుచు మదరాసులోని తమ మిత్రులకుగాని, దయచేసి పంపవలని ప్రార్థించుచున్నాను.

నేను డైరెక్టరుగా వెళ్లగోరు బరువుకు ఏకాగ్రచిత్తముతోను భక్తిశ్రద్ధలతోను జాగరూకతచిత్తముతోను వినియోగించి ప్రజాసేవ చేయుదునని చెప్పుట మనావశ్యకము.

దివాన్ బహదూర్ టి. రాఘవయ్య
సి. ఎస్ ఐ.,
"శేంకబిలాస్", గ్రీమ్సురోడ్డు,
కెతీడల్ పోస్టు, మదరాసు

సయింటిఫిక్ బంగారు ఆభరణములు,

హైకోర్టు జడ్జీలు, ప్రభుత్వ మంత్రులు, కాంగ్రెసు ప్రసిడెంట్లు, శాసనసభ్యులు మొదలగు గొప్పవారిచే ప్రశంసింపబడి, ఈ కంపెనీ గవర్నమెంటులో రిజిస్టరు చేయబడినది.

పూర్తి కిటలాగు ఉచితము.

S.O.B.C.

ది సైంటిఫిక్ గోల్డుబాంగిల్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు 43, బైరాగిమఠం వీధి.
పోస్టుబాక్సు 203
(187 86) మద్రాసు

గనేరియామిక్చర్

మంజక్షణములు, పిచికారీలు లేవు. మూడేనిగములలో చురుకు మంటపోవును. సీసా 1 కి రు. 3-00
దీర్ఘవ్యాధికి 3 సీస